


# కలకంఠి కన్నీరు

— చందు సోంబాబు

నేను చచ్చిపోయి మూడేళ్ళయింది. అయినా బతుకుతున్నాను. మంచి అనేదాన్ని ఎప్పుడో మరిచిపోయాను. కానీ ఎవరికీ ఏ విధమైన కీడు నేను తలపెట్టలేదు.

ఈ మూడేళ్ళ నా బరువు జీవితంలో జీవన గమ్యాన్ని మరిచిపోయాను. కానీ గమ్యం తెలీని గమ్యం కోసం అల్లాడిపోతున్న విరాగిని నేను.

"ఎందుకీ బతుకు?" అనిపిస్తుంది.

"ఎవరి కోసం?"

"దేని కోసం?"

"ఇంకా ఎంత కాలం? ఏ ఆశతో బతకాలి?"

నాకు తెలుసు. నా జీవితానికి ముసు రెప్పుడో పట్టింది. చీకట్లు అలుముకున్నాయి.

ఈ ప్రపంచం పైన రోత, అసహ్యం, కసి నాలో చెలరేగుతున్నాయి. చావలేక, బతకలేని బతుకుని చచ్చిన శవంలాలా గినుస్తున్న దౌర్భాగ్యుడ్ని.

గుండెలో బాధ.

మనసు నిండా చీకటి.

అశాంతితో కూడిన ఆలోచనలు.

రాత్రికీ, పగలుకీ తేడా లేని బతుకు.

నా చుట్టూ నన్ను దహించేస్తున్న పరిస్థితులు నన్ను తింటున్నాయి.

నేను చేసిన తప్పేమిటి?

ప్రేమించడమా?

ప్రేమించడం నేరమా?

ప్రేమంటే ఏమిటి?

రెండు మనసుల కలయిక. అంతేనా? కాదు.

మరేమిటి?

మనిషిని సులువుగా చంపే విషం. అన్ని విషాల్లోకి

అతి ప్రమాదమైన విషం 'ప్రేమ'.

ఆ విషాన్ని తాగిన ఫూల్‌ని నేను. ఏదైనా నా శరీరాన్ని కాల్చేసి, నాకీ మహాయాతన నుంచి విముక్తిని కలిగించినా బతికిపోదును.

కానీ నాకు అంత అదృష్టం ఎక్కడిది? నా మనసుని కోస్తూ, గుండెను చీలుస్తూ, చావకుండా, బతకనీయకుండా చేస్తున్నవి పరిస్థితులు...

సిగరెట్టు పొగ ఊపిరి తిత్తుల్లోకి పోతూంది. కిటికీ లోంచి బయటికి చూశాను.

బయట వెన్నెల వేడిగా కాలిపోతూంది. ఆ వెన్నెల దెబ్బకి ప్రాణం పోతే!

పక్క గదిలోకి తొంగి చూశాను. సుజాత మంచం పైన నిద్ర పట్టక కదులుతూంది.

"సుజాతా?"

అద్దంలో మొహం చూసుకున్నాను. విస్కీ శల్యమైన నా శరీరం నాకే అసహ్యంగా కనిపిస్తూంది. రాత్రి ఒంటి గంట దాటుతూంది. కళ్ళు మండుతున్నాయి. నిద్ర పట్టదు. పొదలోంచి తొంగి చూసే చిరుత పులి కళ్ళలా ఎర్రగా ఉన్నాయి నా కళ్ళు.

ఎండిపోయిన నా పెదవుల పైన సన్నని చిరునవ్వు కదిలింది. ఆ నవ్వులో జీవం లేదు.

నిస్పృహ కొట్టొచ్చినట్టు కనబడుతూంది.

నేనెలా పెరిగాను? నా ఒంటి పైన ఈగ వాలాలన్నా నాన్నగారి అనుమతి కావాలి. తాతగారు రౌండ్సు కెళ్ళొచ్చి నా గురించి అమ్మ నడిగే వారు. నేను నిద్ర పోతే నా మంచం దగ్గిర కొచ్చి నన్ను ముద్దు పెట్టుకుని మేడ పైకి వెళ్ళేవారు.

స్నేహితుల దృష్టిలో నేను ఒక రాకుమారుణ్ణి.

ఇంత ప్రత్యేకంగా పెరిగిన నేను జీవితంలో ఓడిపోయి చేతులారా జీవితానికి ఫుల్ స్టాప్ పెట్టడం నాకు చిన్నతనం అనిపించింది.

అందుకే ఈ దిక్కుమాలిన బతుకు ఇంకా మిగిలింది.

తాతగారు పోయారు. నాన్నగారు పోయారు.

అమ్మ అమాయకురాలు. సాక్షాత్తూ లక్ష్మీదేవి మా అమ్మ. అమ్మ కోసం, నా పైనే తన ప్రాణం పెట్టుకుని బ్లడ్ ప్రెషర్‌తో బాధ పడే అమ్మ కోసం నే నిప్పుడు బతుకుతున్నాను.

అమ్మ మామయ్య దగ్గర ఉంటూంది.

అమ్మా!

ఏడుపొచ్చింది.

అమ్మ ఒడిలో నా ప్రాణం పోవాలి. అది నా కోరిక. అలా జరిగితే అమ్మ తట్టుకుంటుందా?

స్కాచ్ నా గొంతులోంచి దిగుతూంది.

గుండెలో పొగలు, సెగలు కక్కుతూంది. కానీ స్కాచ్ విస్కీ కూడా నన్ను లొంగతీసుకో లేక పోతూంది. సేదదీర్చి, లాలించి, జోకొట్ట లేకపోతూంది.

సిగరెట్టు కాల్చి కాల్చి పెదవులు మండుతున్నాయి. జీవితంలో థ్రిల్ నశించింది. స్కాచ్ విస్కీలో థ్రిల్ చచ్చిపోయింది.

అడుగుల చప్పుడయింది.

తలెత్తి చూశాను.

సుజాత!

దిగులుగా కన్నీళ్ళతో చూస్తూంది. పెదవులు అదురుతున్నాయి. తలెత్తి సూటిగా సుజాత కేసి చూడలేకపోయాను.

నా కేడుపొస్తూంది.

సుజాత నా కల. నా ప్రాణం. అన్నీ తనే అనుకున్నాను.

అదిప్పుడు కాదు. నాలుగేళ్ళ క్రితం. సుజాత నాకు దూరం అవుతుందని కలలో కూడా అనుకో లేదు.

విస్కీ గ్లాసు అంచుపై నుంచి చూశాను.

సుజాత నా ఎదురుగా కూర్చుంది.

"చందూ!" పిలిచింది.

"ఊ" నవ్వడానికి ప్రయత్నం చేసి విఫలమయ్యాను.

కళ్ళు చిట్లించి చూశాను. సుజాత గాజుగ్లాసు చేతిలోకి తీసుకుని విస్కీని గ్లాసులో పోసింది.

సుజాత అకారణంగా అదోలా నవ్వింది. ఆ నవ్వులో నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టుగా కనబడుతూంది.

"నాకు అలవాటే— కొత్తేం కాదు" అంది గ్లాసుని పెదవుల దగ్గరికి తీసుకుంటూ.

నేను అభ్యంతర పెట్ట లేదు.

సిగరెట్ వెలిగించి, పొగ గాలిలోకి వదిలి సుజాత మొహంలోకి చూశాను.

సుజాత!

మెర్క్యురీ దీపం వెలుగులో నా కళ్ళు చెదిరాయి.

అందం. . .

అందానికి నిర్వచనం సుజాత!

సుజాత మనిషి కాదు. అందానికి ప్రతిరూపం. అప్పటికంటే ఇప్పుడు మరింత అందాన్ని పుణికి పుచ్చుకుంది సుజాత.

దేవతల్ని సైతం ఈర్ష్యపడేలా చేసే సుజాత సౌందర్యాన్ని ఆరాధనగా చూడ్డానికి బదులు ఈసడించుకోవాలనిపించింది.

సుజాత విస్కీ సిప్ చేస్తూంది. బరువైన కళ్ళతో మత్తుగా చూస్తూంది నన్ను.

తెల్లని కంఠంలోంచి విస్కీ సెగలు కక్కుతూ ఆమె శరీరంలో ప్రవేశించడం నా కళ్ళకి కనబడుతూంది.

చెదిరి మొహం పైకి పడుతున్న జుట్టుని నిర్లక్ష్యంగా ఎడం చేత్తో వెనక్కి తోసుకుంది.

సుజాత టీపాయ్‌పైన ఉన్న సిగరెట్ పెట్టెని చేతిలోకి తీసుకుంది.

సుజాత సిగరెట్టు వెలిగించింది.

"నీ కెలా అలవాటయింది?" జీరబోతున్న గొంతుతో అడిగాను.

సుజాత విరాగినిలా నవ్వింది.

"తాగడానికి కేవలం అలవాటే ఉండక్కర్లేదుగాని అంది.

"నిజమే; కానీ దీన్ని గుండె పగిలిన వాళ్ళు బతుకుపైన ఏ ఆశా లేనివాళ్ళు తీసుకుంటారు."

"నా గుండె పగిలిపోయిందనీ, బతుకుపైన ఏ ఆశా లేదనీ అనుకోవచ్చుగా."

"నీకు పెళ్ళయింది. భర్త ఉన్నాడు. ఇద్దరు పిల్లలున్నారు. సుఖంగా సంసారం చేసుకుంటున్నావు ఆశలతో భవిష్యత్తు కోసం పునాదులు వేసుకుంటున్నావు. అలాంటప్పుడు,"

సుజాత ఒకక్షణం కళ్ళు మూసుకుంది. కళ్ళలో నీటి పొరలు కనబడుతున్నాయి.

"కావచ్చు. కానీ నాకు జీవితమంటే ఆశా నమ్మకం ఇప్పుడు లేవు."

సుజాత మాటలు నాకు చిత్రంగా తోచాయి.

నా కోపమొస్తూంది.

"అంటే?" అన్నాను.

సుజాత గ్లాసు కింద పెట్టేసింది. అప్పటికే మూడు రౌండ్లు తీసుకుంది విస్కీ.

"కొన్ని చిక్కుముళ్ళు ఉంటాయి చందూ. దారం తెంపెయ్యాలే కానీ, ముడి విప్పలేం. కొన్ని సమస్యలూ అంతే. ఒక్కోసారి నా కనిపిస్తుంది ఈ బాధ నుంచి నాకత్యంత ప్రియమైన మనిషి రక్షించి నన్ను తన గుండెలో దాచుకోకూడదా అని. కానీ అది కాళ్ళు లేని కలని నేను మరచిపోలేదు."

సుజాతపట్ల నేను ద్వేషాన్ని పెంచుకున్న మాట నిజమే. సుజాత నన్ను మోసం చేసింది. కానీ సుజాత మాటలవల్ల ఇప్పుడు తను కష్టాల్లోనూ, బాధల్లోనూ ఉందని అర్థం అవుతూంది. నాకెందుకో ఆమెపట్ల సానుభూతి కలుగుతూంది. ఆ మనిషంటే ఇకప్పుడు ప్రాణం నాకు. కానీ నన్నూ నా ప్రేమనీ గడ్డి పోచగా పక్కన పడేసింది సుజాత.

నాకేం మాట్లాడాలో తోచలేదు.



రేఖలలో హంస

డిజైన—గాలి శంకరరావు (హైదరాబాద్—20)

**200 అనుభవ వర్తక రహస్యములు**

ఇందు సోపు, ఫినాయిల్, అగరువత్తులు, సాంబ్రాణి, మైనపువత్తులు, పండ్లపొడి, సిరా, కర్పూరము, పన్నీరు ఎన్నో చేయు విధములు గలవు. రూ. 8—00
అనుభవవైద్యము ( 4 భాగములు) రూ. 8—00
కుట్టుపని స్వబోధిని (పటములతో) రూ. 6—00
కొక్కోకము ( పటములతో )... రూ. 5—00
మహాగారడీ జాలరహస్యములు . . . రూ. 5—00
సర్వ దేవతా వశీకర మంత్రములు పూజా చక్రములతో కూడినది. . . . రూ. 6—00

**GIRI BOOK DEPOT (A)**
34. P.K.G. St. Ist Lane Madras-1.

**వాయిదాలమీద ట్రాన్సిస్టర్లు**

ఎగుమతి నాణ్యత గల శక్తివంతమైన ఏ/సి—కవ్ బ్యాటరీ మల్టీ—బ, 4 బ్యాండ్ల అఖిల ప్రపంచ ట్రాన్సిస్టర్ ను ఇప్పుడు నెలసరి రు. 10/-ల సులభ వాయిదాల మీద పొందండి. వెల రు. 250/—లు, రెండు సంవత్సరముల గ్యారంటీతో ప్రతి పల్లెకు, పట్టణంకు మీ ఇంటికి పంపబడగలదు. ప్రతి సెట్టు తోను లైసెన్సు ఉచితము. నేడే ఆర్డరు పంపండి.



**EACHO RADIO & TRANSISTOR CO. (AP)**
Post Box No. 9447, Delhi-110051.

**మీకు బేబీ/బాబు కావాలా!**



ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలచే నిరాశ చెందిన సోదరీ సోదరులు అనేకులు మా సలహాచే సంతానవంతులయి ఇచ్చిన యోగ్యతా పత్రములు కలవు. స్త్రీ పురుష వంధ్యాదోష నివారణ నిపుణులు. ఉచిత వివరములకు

**శ్రీ నాగార్జున మూలిక కుటీరం**
రైల్వేస్టేషన్ వద్ద, రామాలయం వీధి,
తెనాలి - 2.

సుజాత బాధగా నవ్వింది. విరక్తిగా నవ్వింది వెర్రిగా నవ్వింది.

"నాకు తెలుసు చందూ, నన్ను అగ్ని నించి ఎవరూ రక్షించ లేరు. ఈ అగ్నినించి నన్ను రక్షించేది శాంతినిచ్చేది చితిమంటలే అని నాకు తెలుసు" అంది సుజాత.

నేను తలెత్తి సుజాత కళ్ళలోకి చూశాను. కళ్ళలో కన్నీరు. చివాల్న లేచి లోపలికి పరుగు తీసింది సుజాత.

సుజాత మంచం పైన అడ్డంగా పడి బావురు మంది.

వెళ్ళి సుజాత మంచం పైన కూర్చున్నాను మెల్లగా భుజం పైన చెయ్యి వేశాను.

సుజాత ఏడుస్తూంది.

"సుజాతా" అని పిలిచాను.

సుజాత చివాల్న తలెత్తి చూసింది.

నాలుగేళ్ళ క్రితం సుజాతా నా కళ్ళముందు నిలుచుంది. ప్రేమకి నిర్వచనం మా జంటే అనేవాడు నా స్నేహితుడు దాసు. సుజాత అప్పట్లో ఒక బ్యాంకులో పని చేసేది.

ఆ రోజు నాకింకా గుర్తు. సుజాత నా గుండెల్లోకి ఒదిగిపోయి అన్న మాటలవి.

"సుజాతా ఒకమాట అడగనా!" అన్నాను.

నా మెడ చుట్టూ చేతులేసి నా కళ్ళలోకి చూస్తూ "ఊ. . ." అంది.

"నేనంటే ఎందుకు అంత ఇష్టం," అడిగాను.

"నన్ను కాదు, నా మనసు నడుగు," అంది.

"అలాగే. అయితే ఉండు," అంటూ గభాల్న సుజాతని గట్టిగా కౌగలించుకున్నాను.

సుజాత అల్లరిగా నవ్వేసి అంది.

"నాకు తెలుసు నువ్వీ పని చేస్తావని,"

"అయితే కావాలనే అలా అన్నావన్నమాట. సుజాతా మనం ఎప్పుడూ ఇలాగే ఉండిపోవాలి," అన్నాను.

"ఈ కొండ మీదా?" అని నవ్వింది.

"అది కాదు. ఇలాన," అని మళ్ళీ సుజాతని ముద్దెట్టుకొన్నాను.

"ఎందుకంత తొందర," అడిగింది.

"ముందు నేను తొందర పడితే, తర్వాత నువ్వే తొందర చేస్తావని," అన్నాను.

"ఛీ. . .పాడు" అంది.

"అవును సుజా, ప్రేమనేది ఒకసుకుమారమైన పువ్వు. ఆ పువ్వుని చక్కగా వికసింపచెయ్యాలి అంటే దానికి మంచి పోషణా, రక్షణా కావాలి!"

"అది మన చేతుల్లోనే ఉంది చందూ, మనల్ని ఎవరూ విడదీయలేరు," అంది దృఢంగా ఆ రోజు.

వారం తిరగలేదు. సుజాత పెళ్ళి శుభలేఖ ఇచ్చింది. నేను స్థాణువునై పోయాను.

"సుజా! ఇది నిజమా?" అడిగాను.

"నిజమనేగా శుభ లేఖ ఇస్తున్నాను," అంది.

"థాంక్స్! కనీసం శుభలేఖ ఇచ్చి నీ పెళ్ళికి పిలవాలనుకున్నావు!"

సుజాత మాట్లాడలేదు.

"సుజాతా!"

"చెప్పండి!"

సంబోధనలో మార్పు గమనించాను.

"ఇంతకాలం మన మధ్య ఉంది ప్రేమ కాదా?"

"ముందు అవుననుకున్నాను. తర్వాత ఆకర్షణ అనుకొన్నాను."

"థాంక్స్, అతనెవరు?"

"పేరుందిగా ఇన్విటేషన్లో. కృష్ణాజిల్లా"

"బాగా డబ్బున్న వాళ్ళనుకుంటాను."

"అవును."

"నా దగ్గర డబ్బు లేకపోవడమే నా అర్హతని కొట్టిపారేసిం దనుకుంటాను." సుజాత చాలా నిర్లక్ష్యంగా అంది.

"ఏమో! అది నిజమే కావచ్చు. నిన్ను చేసుకుంటే నాకే సుఖభోగాలూ ఉండవు."

కొరడాతో కొట్టినట్టయింది నాకు.

సుజాత పెళ్ళి అయిపోయింది. ఉద్యోగం మానేసి అతనితో వెళ్ళిపోయింది. నాకు డబ్బు సంపాదించాలన్న పట్టుదల పెరిగింది. అదృష్టంకొద్దీ నేను రాసిన సినిమా కథలు సూపర్ హిట్ అయినాయి. దానికి కారణం నాలో ప్రేమపట్ల పెలరేగుతున్న కసి, ద్వేషం. నే నిప్పుడు చాలా బిజీ రచయితని. ఆ బిజీ అన్నమాట నక్కనే కొన్ని అలవాట్లకి లోనయ్యాను.

ఎక్కడున్నా, ఏం చేస్తున్నా నా గుండెలో ఒక మూల సుజాత చెయ్యి పెట్టి కెలుకుతూనే ఉంది.

నేను పెళ్ళి చేసుకోలేదు. ప్రేమించిన కారణంగా ఆడదానిపైన నమ్మకాన్ని పోగొట్టుకున్నాను. చేతినిండా ఖర్చు పెట్టుకోడానికి డబ్బున్నా మన శ్శాంతి లేని బతుకు నా దిప్పుడు.

ఇన్నేళ్ళ తర్వాత సుజాత నన్ను చూడ్డానికి వచ్చింది.

"నేనంటే నీకు అసహ్యంగా లేదూ?" అడిగింది.

"ఎందుకు?" అడిగాను.

"నేను నిన్ను వంచన చేసిన దౌర్భాగ్యురాలిని చందూ."

"అవన్నీ నీ కింకా గుర్తున్నాయా?" అడిగాను.

"ఆడది అన్నీ మరిచిపోయినట్టు నటిస్తుంది. అలా నటించాలి కూడా. ఆ నటనే లేకపోతే ఆడదసలు బతకలేదు చందూ. నేను నిన్ను ఎందుకు వదులు కున్నానో తెలుసా?"

"ఇప్పు డవన్నీ ఎందుకు? నేను అడగలేదుగా!"

"నేను చెప్పాలి. అన్నీ చెప్పి ఒక్కసారి నీ కౌగిలిలో తృప్తిగా నలిగిపోవాలనీ వచ్చాను చందూ."

"సుజా" అన్నాను.

"ప్లీజ్, నువ్వేం మాట్లాడకు. నన్ను చెప్పనీ. ప్రేమ ప్రేమే కానీ మరోటి కాదనీ నాకు తెలుసు చందూ. కానీ కొన్ని పరిస్థితులకి నేను తలవంచాను."

నేను ఏమీ మాట్లాడలేదు. తనే మాట్లాడు తూంది.

"చరిత్రలో మనం ఎన్నో ప్రేమ కథల్ని చదివాం. ఏ ప్రేమ కథని తీసుకున్నా, పెద్దవాళ్ళ తొందరపాటే కనబడుతూంటది కానీ, ప్రేమికుల ప్రేమలో దోషం ఎక్కడా కనపడదు. మా నాన్న బెదిరింపుకి నేను లొంగి పోయాను.

"ఆ రోజు నేను నువ్వన్నట్టు సామాన్యురాలినే. కానీ ఈ రోజు నా దగ్గర డబ్బుంది. ఈ ఇల్లు

నా సొంతం. కారు కొన్నాను. అన్నీ వసతులా నా కున్నాయి. కానీ మనశ్శాంతి ఏది?''

''నాకు తెలుసు. నువ్వు నన్నెలా ప్రేమించావో తెలీదా నాకు. అందుకే నువ్వు నన్ను మరచి పోవాలనీ, నువ్వు సుఖంగా ఉండాలనీ ఆ రోజు నువ్వు బాధ పడే మాట లన్నాను. కానీ అలా మాట్లాడుతున్నప్పుడు నే నెంత రంపపు కోతకి లోనయ్యానో నీకు తెలీదు. వేదాంతంలో పడితే మనశ్శాంతి దొరుకుతుం దేమోనని ఉపనిషత్తులు చదివాను. భగవద్గీత చదివాను. నలభై రోజులు ఒంటి పూట తింటూ గడిపాను. నువ్వు గుర్తుకొచ్చినప్పుడల్లా, నీకు నేను చేసిన ద్రోహాన్ని తలుచుకున్నప్పుడల్లా భోజనం మానేసి నన్ను నేను శిక్షించుకున్నాను.

''అయినా ఎక్కడా శాంతి లేదు నాకు. ఇప్పుడు దేవుణ్ణి కూడా ఇదివరకంతా గాఢంగా నమ్మలేని దౌర్భాగ్యురాల్ని అయ్యాను చందూ.''

సుజాత నా రెండు చేతులూ పట్టుకుంది. కన్నీళ్ళతో నా కళ్ళలోకి చూసింది. మూర్తీభవించిన శోకదేవతలా ఉంది సుజాత.

''చందూ, నన్ను క్షమిస్తావా!''

నా కేం చెప్పాలో తోచలేదు.

''నేను చేసిన తప్పుకి రెట్టింపు శిక్షని అనుభవించాను.

నేనంటే ఎవరు? ఈ శరీరం, మనసే కదా! ఈ శరీరం ఇష్టంలేని ఎన్నో బాధలు పొందింది. కావాలని నన్ను నేను హింసించుకుని, ఒకప్పటి నాకు 'నీడ'లాగా మిగిలాను. ఇక మనసంటావా,..ఈ మూడేళ్ళ నించి ఎంత చిత్రహింస అనుభవిస్తున్నదీ నాకే తెలుసు.''

సుజాత ఎన్నో చెబుతూంది. కానీ నాకు ఏమీ అర్థంకావడం లేదు.

సుజాతకేం తక్కువని? ఖరీదైన మొగుడున్నాడు సుఖ సంసారం. . .అన్నీ ఉన్నాయి.

''చందూ, నేను నీ దగ్గర కెందుకొచ్చానో తెలుసా మన మధ్య 'ప్రేమ ఋణం' మిగిలిపోయింది. నేను నీకు ఋణపడిపోయాను. ఈ ఋణం తీరితే తప్ప నాకు శాంతి లేదు. నన్ను నీలోకి తీసుకో నా ఈ కోరికను కాదనకు.''

సుజాత నన్ను కుదిపేస్తూంది. సుజాతని ఎలా ఓదార్చాలో అర్థం కావడం లేదు.

''నువ్వు రాయివే చందూ. నువ్వు అందరిలాంటి వాడివే. నీలోనూ చలనం లేదు. నడి సముద్రంలోని వ్యక్తికి చుట్టూ నీరే అయినా, తాగడానికి నీటి చుక్క దొరకదట. నేనూ అంతే. నా చుట్టూ ఎందరో వ్యక్తులు. కానీ నేను ఒంటరిదాన్ని — నేను ఒంటరి దాన్ని.'' ఏడుస్తూంది సుజాత.

''సుజా, ఎందు కింత సైకలాజికల్‌గా బాధ పడుతున్నావో నా కర్థం కావడం లేదు'' అన్నాను మెల్లగా.

''అంతకంటే మేనియాక్‌నని చెప్పు. బ్లంట్‌గా 'పిచ్చిది'అను. పిచ్చివాళ్ళకిలభించే సత్కారం ఏమిటి? రాళ్ళతో కొట్టడమేగా? కానీ పిచ్చివాళ్ళకీ కలలు, కన్నీళ్ళు ఉంటాయి. కానీ అర్థం చేసుకునే దెవరు?''

నేను ఏం మాట్లాడాలో తోచని సందిగ్ధపరిస్థితిలో పడ్డాను. కారణం చెప్పకుండా ఆవేదన, అశాంతి గురించే మాట్లాడుతూంది. అసలు సమస్య ఏమిటో తెలిస్తే పరిష్కారం గురించి ఆలోచించవచ్చు. సుజాత ఇంకా ముసుగులోంచి బయటికి రాలేదు. కానీ నేనేం చెయ్యగలను?

ఆలోచిస్తూనే సిగరెట్ వెలిగించాను.

''మూశావా! నే నున్నాను, భయపడకు అని ఒక్క మాట నువ్వనలేకపోయావు. నాకు తెలుసు చందూ.''

''సుజా, నన్ను గురించే నేను ఆలోచించాను. కానీ నీలో ఇంత ఆవేదన దాగుందని ఎప్పుడూ వూహించలేదు. నీలో అశాంతికి అసలు కారణం ఏమిటో చెప్పు. పరిష్కారం ఆలోచించవచ్చు'' అన్నాను.

''పరిష్కారం ఒక్కటే చందూ.''

''ఏమిటి?''

''చావు!''

''చావు సమస్యల్ని పరిష్కరించదు. పెళ్ళయిన ఆడదానిలో ఇంత అశాంతి పేరుకుంటే అంటే కారణం భర్త నిరాదరనే కావాలి నా దృష్టిలో. నాకు నిజం చెప్పు—అతను నిన్నెలా చూస్తాడు?''

సుజాత బరువుగా నిట్టూర్చింది. టీపాయ్ పైన బాటిల్ని చేతిలోకి తీసుకుని 'నీట్' గా తాగేసింది.

నా ప్రశ్నకి సమాధానం చెప్పలేదు సుజాత. చేతుల్లోకి మొహాన్ని తీసుకుని వెక్కి వెక్కి ఏడవటం మొదలు పెట్టింది.

సుజాతని పొదివి పట్టుకుని తీసుకెళ్ళి మంచం పైన పడుకోబెట్టాను. అయిదు నిముషాల తర్వాత సొమ్మసిల్లి నిద్రలోకి జారిపోయింది సుజాత.

భారంగా వూపిరి తీసుకున్నాను.

ఏదో బలమైన కారణం లేకపోతే సుజాత అలా మానసికంగా దిగజారిపోదని నాకు తెలుసు.

ఏది ఏమైనా నాకు కొంత తృప్తిగా ఉందిప్పుడు. సుజాత మనసులో నా స్థానం చెదిరిపోలేదు. ప్రేమ ప్రేమే కానీ మరోటి కాదని తెలుసుకున్నాను. ప్రేమకి గెలుపుకంటే ఓటమే ఎక్కువ. అందుకనే ఎన్నో ప్రేమ కథలు ఇలా ఓడిపోతూ ఉంటాయి. బరువుగా కళ్ళు మూసుకుని పడుకున్నాను.

తెల్లారింది. బరువుగా నిద్ర లేచి సుజాత గదిలోకి నడిచాను.

మంచం పైన సుజాత లేదు. ఉలిక్కిపడ్డాను.

మంచం పైన ఒక కవరు కనపడింది.

గబ గబ కవరు చించాను. సుజాతరాసిన ఉత్తరాన్ని చదివాను.

''చందూ,

నేను నీ దగ్గర కొచ్చింది నీ ఒడిలో నా ప్రాణం వదలాలని. నీ చేతుల మీదుగా నా జీవితానికి చరమ గీతం పాడా లనుకున్నాను. కానీ నిన్ను చూసేక నేను నీకెంత ద్రోహం చేసిందీ అర్థం చేసుకున్నాను. నా కోసంనీజీవితాన్ని నాశనం చేసుకున్న త్యాగమూర్తివి నువ్వు. నీముందు నేను ఓడిపోయాను.

ఒక్కసారి మనసారా నీ చేతుల్లో నలిగిపోవాలని ఎంతో ఆశతో నీకోసం ఇంత దూరం వచ్చాను కానీ నాకు ఆ అదృష్టమూ లేకపోయింది. నువ్వు. రాసుకున్న డైరీ చదివాను. అది తప్పే అని తెలుసు. నాపై నీక ప్రేమ ఏమాత్రం ఉందీ తెలుసు కోవాలన్న నాపనుమాత్ర ప్రయత్నం అది. నా మీద నీ ప్రేమ చెరిగిపోలేదు. అది చాలు నాకు.

చందూ నా భర్త గురించి అడి వు. ఏం చెప్పమంటావు? కానీ నా బాధని నీకు కపోతే ఎవరికి చెప్పుకోను చందూ.

అతను పశుప్రకంటే హీనమైన మనిషి. అత నో వ్యసనాల పుట్ట. వేలకి వేలు అప్పులు చేసి ఆఖరి కిప్పుడు తన అవసరాలకి నన్నూ, నా అందాన్నీ అద్దె పెట్టుకుని దర్జాగా బతుకుతూన్న పురుషోత్తముడు నా భర్త. నాకోసం విటులని వేటాడ్డమే ఇప్పుడు అతని ఉద్యోగం.

నిజం చెప్పు.—ఇప్పుడు నీకు నాపైన అసహ్యం వేస్తూంది కదూ? అందుకే నీతో మాట్లాడాలన్నా, మొహం చూడాలన్నా మొహం చెల్లడం లేదు. భయం వేస్తూంది. అందుకే వెళ్ళిపోతున్నాను చందూని నీకు దూరంగా వెళ్ళిపోతున్నాను. ఇక ఈ జీవితంలో తిరిగి నీకు తారసపడను. నిన్ను బాధ పెట్టను. ఆఖరుసారి నిన్ను అర్థించేది ఒక్కటే. నన్ను క్షమించు.

కన్నీళ్ళతో...

— నీ సుజాత.

ఆ క్షణంలో సుజాత భర్త నా కళ్ళ బడితే ముక్కలు ముక్కలుగా నరికివేయాలనిపించింది. ఎలా ఉన్నవాణ్ని అలాగే విసురుగా బయటకు వచ్చి కారెక్కాను. ట్రాఫిక్ రూల్స్‌ని పాటించకుండా పది నిముషాల్లో సికింద్రాబాద్ స్టేషన్ చేరాను. కానీ. . .అప్పటికే నేను లేటయ్యాను.

కృష్ణా ఎక్స్‌ప్రెస్ కదిలింది. దిగజారిపోతున్న గుండెతో చూశాను.

ఒక కంపార్టుమెంటులో సుజాత. . .కన్నీళ్ళతో నాకేసి చూస్తూ చెయ్యి గాలిలో వూపుతూంది.

వెళ్ళిపోతున్న రైలుకేసి దిగులుగా చూస్తూ నించుండి పోయాను.

ఆవేశంలో ఏదో చెయ్యాలని వచ్చానే కానీ, సుజాతకి నేనేం చెయ్యగలను?

నా జీవిత కాల మెంత?

డాక్టరు చెప్పింది ఒక ఆరు నెలలు ప్లాటుఫారం పైన నా అడుగులు భారంగా పడుతున్నాయి. మన సుని ఆలోచనలు తింటున్నాయి.

ఆ ఆలోచనలతోనే కారుదగ్గరికి చేరాను. కారు రోడ్డు పైన మెల్లగాజారిపోతూంది.కన్నీరు మునురు తూన్న నా కళ్ళకి రోడ్డు మసకమసకగా కనిపిస్తూంది.

*

---

**చెడ్డపని చేయడం దుర్మార్గం. ఏ ప్రమాదానికి లోనుకాకుండా మంచి పని చేయడం గొప్ప విషయం. కాని అనేక ప్రమాదాలను ఎదుర్కొంటూ ఒక మంచి పని చేయడం అద్భుతం.**

**— ప్లూటార్క్**

**అజ్ఞానానికి తోబుట్టువు స్వోత్కర్ష.**

**— ఫ్రాంక్లిన్**

**యువకుడుగా కనిపించా లనుకోవడం వివేకవంతుల లక్షణం కాదు.**

**— స్విఫ్ట్**